క్లుప్తంగా

ఇష్టంతో చదవాలి



నర్మెట: విద్యార్థినులు కష్టపడి కాకుండా ప్రణాళికా బద్ధంగా ఇష్టంతో చదివి లక్ష్యాలను సాధించాలని హనుమకొండ, జనగామ జిల్లాల డీటీడీఓ ప్రేమకళ అన్నారు. స్థానిక గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలను మంగళవారం సందర్శించిన ఆమె పదో తరగతి విద్యార్థినులకు స్టడీ మెటీరియల్‌ను అందించారు. ప్రభుత్వం మెరుగైన వసతులతో కూడిన విద్యను అందిస్తుందని, ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం బి.కిష్ట, ఉపాధ్యాయులు భూక్యా వాసు, హర్సింగ్, శ్రీమతి, సమ్మక్క, శంకర్ కుమార్, లచ్చిరాం, గురు, రవి, సరస్వతి, రవిందర్, సజ్జన్‌లాల్, కిషన్, స్వరూప, దశరథ్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



జఫర్‌గఢ్: మండలంలోని కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థిని మద్ది అంజలి జాతీయ స్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు ఎండీ పర్వేజ్ తెలిపారు. మంగళవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 12, 13వ తేదీల్లో నిజామాబాద్ జిల్లాలోని ఆర్మూర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 16, 17 తేదీల్లో ఛత్తీస్‌గఢ్‌లో జరుగనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు ఆయన వివరించారు. కాగా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని అంజలితో పాటు పీఈటీ యాదగిరిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్‌బాబు, వెంకటేశ్వర్లు, చంద్రమోహన్, రవి, గిరిజ, ప్రభాకర్, స్వరూప, అనిల్, వేణు, సిరాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలన



జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని ఎంసీహెచ్ ఆవరణలో 50 పడకలతో క్రిటికల్ కేర్ సెంటర్ భవన నిర్మాణ భూమి పూజకు మంత్రి హరీష్‌రావు బుధవారం రావాల్సి ఉండగా సీఎం పర్యటన నేపథ్యంలో కార్యక్రమం రద్దయిందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి తెలిపారు. భవన నిర్మాణ స్థలాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రభుత్వం విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. డీసీపీ సీతారాం, ఎంపీపీ మేకల కళింగరాజు, పీఏసీఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, సూపరింటెండెంట్ సుగుణాకర్ డీఈ లక్ష్మీనారాయణ, ఏడీ వేణుగోపాల్, బీఆర్‌ఎస్ నాయకులు శివరాత్రి రాజు, దానియల్, జగదీష్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

జనగామ రూరల్: తెలంగాణ మైనార్టీ ఉద్యోగుల సంఘం జిల్లా నూతన క్యాలెండర్‌ను మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు అంకుషావలి, కౌన్సిలర్ అబ్దుల్ సయ్యద్ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలి

జనగామ రూరల్: సంత్ సేవాలాల్ జయంతిని విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ కన్వీనర్ వాంకుడోతు అనిత అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని డీటీడబ్ల్యూఓ కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీటీడబ్ల్యూఓ ప్రేమలత పాల్గొన్నారు. బుధవారం బోగ్‌బండారో కార్యక్రమం పట్టణంలోని 2వ వార్డు కౌన్సిలర్ ఇంటి వద్ద ఉంటుందని, సేవాలాల్ జయంతిని గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వామినాయక్, వాసునాయక్, నరేష్, శంకర్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలను అరికట్టాలి

జనగామ రూరల్: గ్రామాల్లో బాల్యవివాహాలను మహిళా సంఘాల సభ్యులు అరికట్టాలని జిల్లా బాలల పరిరక్షణ విభాగం సభ్యుడు రంజిత్ కుమార్ అన్నారు. మంగళవారం గానుగుపహాడ్‌లో ప్రగతి సేవాసమితి చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలపై తల్లిదండ్రులకు మహిళా సంఘాలు అవగాహన కల్పించాలని కోరారు. చైల్డ్ లైన్ కౌన్సిలర్ పద్మావతి, ఆంజనేయులు, కవిత, వాణి ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

రఘునాథపల్లి: నియోజకవర్గ అభివృద్ధే తన లక్ష్యమని ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. మంగళవారం మండలంలోని లక్ష్మీతండా, సోమయ్య కుంటతండా, పొట్టిగుబ్బటితండాల్లో నూతన పంచాయతీ భవనాల నిర్మాణానికి శిలాఫలకాలకు, ఖిలాషాపూర్, రఘునాథపల్లిలో సీసీ రోడ్లకు ఆయన శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఒక అక్షయ పాత్రలాంటిదని, ఏది అడిగితే అది ఇచ్చే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందన్నారు. జెడ్పీటీసీలు బొల్లం అజయ్, మారపాక రవి, పీఆర్ డీఈ శ్రీనివాస్, ఎంపీడీఓ హాషీం, డిపో మేనేజర్ జ్యోత్స్న, సర్పంచ్‌లు, ఎంపీటీసీ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భరత్‌కు పరామర్శ..

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ యువ నాయకుడు మాటూరి భరత్‌ను ఎమ్మెల్యే రాజయ్య పరామర్శించి రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు.



పంచాయతీ భవన నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజయ్య

విద్యార్థులకు ఆల్‌ఇన్‌బుక్స్ పంపిణీ..

ఖిలాషాపూర్ ఉన్నత పాఠశాలలో వరంగల్ నిట్ అలుమినీ చాప్టర్ అధ్యక్షుడు(పీఆర్ డీఈ) చంద్రగిరి శ్రీనివాస్ ఆర్థిక సహకారంతో 10వ తరగతి విద్యార్థులకు ఎమ్మెల్యే ఆల్‌ఇన్‌వన్ బుక్స్ పంపిణీ చేశారు. జెడ్పీటీసీ అజయ్, ఎంపీడీఓ హాషీం, పీఆర్ ఏఈ సతీష్ పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి గొప్పవరం

స్టేషన్‌ఘన్‌పూర్: పేద ఇంటి ఆడబిడ్డలకు రాష్ట్ర ప్రభుత్వ పెళ్లి కానుక, గొప్ప వరం కల్యాణలక్ష్మి పథకం అని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 113 మంది లబ్ధిదారులకు రూ.1,13,13,108 విలువైన కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, జెడ్పీటీసీ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ, తహసీల్దార్ పూల్‌సింగ్‌చౌహాన్, సర్పంచ్ సురేష్‌కుమార్, ఆకుల కుమార్, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, దయాకర్, మునిగెల రాజు, ఆర్‌ఐలు అర్జున్, రవీందర్, నాయకులుపాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి రానివ్వొద్దు

నర్మెట: అధికారులు అభివృద్ధి పనులపై దృష్టి సారించడంతోపాటు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడారు. తొలుత ఆయాశాఖల అధికారులు నివేదికలను వినిపించగా గ్రామాల్లో శిథిలావస్థకు చేరిన ఇనుప విద్యుత్ స్తంభాల తొలగింపు జాప్యంపై విద్యుత్ ఏఈ నర్సింహులుపై సర్పంచ్‌లు అసహనం వెలిబుచ్చగా 15 రోజుల్లో తొలగిస్తామని ఆయన తెలిపారు. సాదాసీదాగా సాగిన సమావేశంలో జెడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జెడ్పీ కోఆప్షన్ ఎండి గౌస్, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, ఎంపీడీఓ ఎండి. ఖాజామొయిఉద్దీన్, తహసీల్దార్ బైరెడ్డి రాజేష్ రెడ్డి, ఏఈలు ప్రశాంత్, ప్రదీప్, ఏఓ సంతోషి, ఎంపీటీసీలు కళ్యాణం మురళి, ముక్కెర యాదమ్మ, బానోత్ లలిత, కో ఆప్షన్ గాదె జోజిరెడ్డి, సర్పంచ్‌లు వెంకట రమణారెడ్డి, శ్రీను నాయక్ పాల్గొన్నారు.



అంగన్‌వాడీల నిర్వహణపై ఆరాతీస్తున్న ఎంపీడీఓ

నేడు వైఎస్ షర్మిల పాదయాత్ర

పాలకుర్తి టౌన్: వైఎస్ షర్మిల చేపట్టిన ప్రజాప్రస్థానం పాదయాత్ర బుధవారం పాలకుర్తి నియోజవర్గంలోని మండలంలో ప్రవేశిస్తుందని వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చల్లా అమరేందర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు, మండలంలో ఉదయం 9.30కు తొర్రూరు(జె) చేరుకుంటుందని, 10 గంటలకు లక్ష్మీనారాయణపురం, 11గంటలకు పాలకుర్తి, 3.45కు దర్దేపల్లి, 4.15కు మల్లంపల్లి, 4.45కు వావిలాల గ్రామస్తులతో షర్మిల మాట్లాడతరాని తెలిపారు. 6 గంటలకు నారబోయిన గూడెంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

లబ్ధిదారులకు రుణాల అందజేత



రుణాలు అందజేస్తున్న కేవీఆర్

కొడకండ్ల: రైతుల అభ్యున్నతి, సంక్షేమమే ధ్యేయంగా డీసీసీబీ బ్యాంకు సేవలందిస్తుందని డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక డీసీసీబీ బ్రాంచ్ ద్వారా నర్సింగాపురానికి చెందిన గుర్రం రజిత, ఏడునూతులకు చెందిన చెన్నబోయిన మంజుల, చెరువు ముందు తండాకు చెందిన వాంకుడోత్ కిషన్‌లకు కర్షకమిత్ర కింది మంజూరైన రూ.17 లక్షల రుణాలను మండలకేంద్రంలో కేవీఆర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సర్పంచ్ మధుసూదన్, మార్కెట్ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ కళ్యాణి, బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు సతీష్‌గౌడ్ పాల్గొన్నారు.

శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు



వివరాలు వెల్లడిస్తున్న డీఎం

జనగామ రూరల్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జనగామ నుంచి శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ జ్యోత్స్న తెలిపారు. జనగామ పరిధిలోని కొమురవెల్లి, పాలకుర్తికి శివరాత్రి సందర్భంగా 16వ తేదీ నుంచి 20వ తేదీ వరకు జనగామ బస్టాండ్ నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు ఏర్పాట్లు చేస్తున్నామని ఈ అవకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే జనగామ డిపోలో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరంలో సిబ్బంది, ఉద్యోగులు కంటి పరీక్షలు చేసుకోవాలన్నారు.

10 శాతం రాయితీ పొందండి

స్టేషన్‌ఘన్‌పూర్: ఆర్టీసీ బస్సులో 10 శాతం రాయితీ పొందాలంటే జూన్ 30 లోపు బస్సు బుక్ చేసుకోవచ్చని వరంగల్ -1 డిపో మేనేజర్ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్‌లో మంగళవారం కంట్రోలర్ రఘువీర్‌తో కలిసి మాట్లాడుతూ ప్రజలు పెళ్లిళ్లు, శుభకార్యాలు, యాత్రలు ఎక్కడికైనా సురక్షితంగా ముందస్తుగా జూన్ 30 లోపు బుక్ చేసుకుంటే చార్జీలపై 10 వాతం రాయితీ పొందే అవకాశం కల్పిస్తుందన్నారు.

దర్శనం టికెట్ రిజర్వేషన్

పాలకుర్తి టౌన్: తిరుపతి వేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు వెళ్లే భక్తులకు ఆర్టీసీ బస్ టికెట్‌ను రిజర్వేషన్ చేసుకుంటే దర్శనం టికెట్‌ను ఇవ్వనున్నట్లు వరంగల్ 1 డిపో మెనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాబృందం సభ్యులు సాంబయ్య, రమేష్, శంకర్, రాజు, శ్రీను, ఎల్లస్వామి, సీఆర్‌సీ యాదగిరి పాల్గొన్నారు.

కార్మికుల హక్కులు కాలరాసిన పాలకులు



దేవరుప్పుల: అమరుల త్యాగాలతో సాధించుకున్న కార్మిక హక్కులు కాలరాసిన పాలకవర్గాలు కనుమరుగైన చరిత్ర ఉందని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి పాలడగు భాస్కర్ అన్నారు. మంగళవారం సింగరాజుపల్లిలో అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇటీవల అకాల మృతిచెందిన సీనియర్ కారోబార్ తాడిశెట్టి శంకరయ్య కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం నీర్మాల, రామరాజుపల్లి మీదుగా పాదయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేసే పంచాయతీ సిబ్బంది హక్కుల అమలు పట్ల పాలకవర్గాల వివక్ష తగదన్నారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు, బిక్షపతి, కాసర్ల మాధవరెడ్డి, యాదిరెడ్డి, జీపీఎడబ్ల్యుయు జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న, మండల కన్వీనర్ బస్వ రామచంద్రు, సైదులు, సోమరాజు, నగేష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో కలెక్టర్ విఫలం

రఘునాథపల్లి: జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అక్రమాలకు అనుకూలంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కరించడంలో జిల్లా కలెక్టర్ పూర్తిగా విఫలమయ్యారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు రాపర్తి రాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలో మూడో విడత ఇందిరమ్మ లబ్దిదారుల ఇళ్ల సమస్యను పరిష్కరించకుండా పేదల జీవితాలతో కలెక్టర్ చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పొదల నాగరాజు, మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

పేదల సమస్యల్ని పట్టించుకోని కలెక్టర్

స్టేషన్‌ఘన్‌పూర్: నిరుపేదల డబుల్‌బెడ్రూం ఇండ్ల సమస్యల్ని పట్టించుకోకుండా కలెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ ఆరోపించారు. డివిజన్ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యల్ని పరిష్కరించకుండా కుర్చీకి పరిమితమై పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి అనుకూలంగా కలెక్టర్ పనిచేస్తున్నారని ఆరోపించారు. భాస్కర్, కుమారస్వామి ఉన్నారు.

అధికారులు ప్రజల పక్షాన పనిచేయాలి

చిల్పూరు: అధికారులు ప్రజల పక్షాన పనిచేయాలే తప్ప రాజకీయ నాయకులకు తొత్తులుగా మారితే ఆందోళనలు చేస్తామని సీపీఎం మండల కార్యదర్శి సాదం రమేష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కలెక్టర్ ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కరించడం మాని ఎమ్మెల్యేకు తొత్తుగా మారి పేదలకు అందాల్సిన డబుల్ బెడ్రూం ఇళ్ల విషయంలో వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

జనగామ రూరల్: విద్యార్థులు శారీరకంగా శ్రమిస్తే ఆరోగ్యంగా, మానసికంగా ఉంటారని పట్టణ ఆరోగ్యవైద్యాధికారి శ్రీవిద్య అన్నారు. మంగళవారం పట్టణంలోని సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో జాతీయ ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థులు వ్యాయామం, సైక్లింగ్‌లాంటివి చేయాలన్నారు. రహెమాన్, శరత్‌కుమార్, రమాదేవి ఉన్నారు.

'కంటి వెలుగు'ను వినియోగించుకోవాలి

బచ్చన్నపేట: అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఇటుకాలపల్లి సర్పంచ్ నాగిరెడ్డి రజిత అన్నారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. గ్రామస్తులు కంటి పరీక్షలు చేసుకునేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు బొడిగం చెంద్రారెడ్డి, ఎంపీటీసీ దూడల కనుకయ్య , ఉప సర్పంచ్ బియ్య అశోక్, మండల వైద్యాధికారి సిద్దార్థరెడ్డి, నాయకులు శశిధర్‌రెడ్డి, వైద్యులు రమ్య, రామానుజాచారి, హబీబ్, ఏఎన్‌ఎం రజిత, సంపూర్ణ, జ్యోతి, ఆశలు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరం ప్రారంభోత్సవంలో సర్పంచ్, వైద్య సిబ్బంది

మొక్కలను రక్షించాలి

బచ్చన్నపేట: వన నర్సరీల్లో వంద శాతం మొక్కలను రక్షించాలని, అలాగే రోడ్లకు ఇరువైపులా నాటిన మొక్కల చుట్టూ పిచ్చి మొక్కలను తొలగించి చుట్టూ ముళ్ల కంచెను ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ రఘురామకృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి వన నర్సరీలను, పల్లె ప్రగతి పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పడుతూ నర్సరీల్లో మొక్కలను పెంచాలన్నారు. అలాగే పల్లెప్రగతి పనులను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు, జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి పాదయాత్రకు ముస్తాబు

దేవరుప్పుల: మండల కేంద్రం నుంచి పాలకుర్తి వరకూ నేడు నిర్వహించే హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొనేందుకు వస్తున్న టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కోసం ఆ పార్టీ భారీ సన్నాహక ఏర్పాట్లు చేసింది. మండల కేంద్రంలోని అంగడి ఏరియాలో ప్రత్యేక శిబిరంలో రేవంత్‌రెడ్డితోపాటు 200 మందికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. దేవరుప్పుల చౌరస్తా నుంచి పాలకుర్తి వరకూ స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. గత ఏడాది ఆగస్టులో 15 న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కుమార్ పాదయాత్ర ఘటనలు పునరావృతం కాకుండా ఈసారి పోలీసు యంత్రాంగం భారీ బందోబస్తు చర్యలు చేపడుతున్నారు.

ఉదయం 8 గంటలకు పాదయాత్ర షురూ –జంగా రాఘవరెడ్డి

మండల కేంద్రం నుంచి నేడు ఉదయం 8 గంటలకు రేవంత్‌రెడ్డి పాదయాత్ర మొదలవుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జంగా రాఘవరెడ్డి వెల్లడించారు. ధర్మాపురం, మైలారం మీదుగా విస్నూర్‌లో లంచ్‌బ్రేక్ అనంతరం పాదయాత్రగా పాలకుర్తికి వెళ్లి సభలో ప్రసంగిస్తారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత విధానాలను ఎండగట్టి కాంగ్రెస్ అండగా నిలుస్తుందనే భరోసా తెలిపే ఈ యాత్రలో అన్ని వర్గాల ప్రజలు భారీగా తరలిరావాలని కోరారు.



దేవరుప్పులలో రేవంత్‌రెడ్డి బృందం బసకు చేసిన ఏర్పాట్లు

విజయవంతం చేయాలి

పాలకుర్తి టౌన్: పాలకుర్తి మండల కేంద్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాథ్ సే హాథ్ జోడో పాద యాత్రను విజయవతం చేయాలని పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ కోరారు. బుధవారం పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో నిర్వహించే బహిరంగ సభలో రేవంత్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు.

అవినీతి పాలనను తెలిపేందుకే జోడో యాత్ర

చిల్పూరు: రాష్ట్రంలో బీఆర్‌ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ అవినీతి పాలనను ప్రజలకు తెలియజేసేందుకే పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హాథ్ సే హాథ్ జోడో యాత్ర చేపట్టారని ఈయాత్రలో ప్రతీ ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మాటి సాంబయ్య అన్నారు. మండలంలోని వెంకటాద్రిపేటలో మంగళవారం మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవి తిరుపతి రెడ్డి అధ్యక్షతన పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 17న రేవంత్ పాదయాత్రను జయప్రదం చేయాలని కోరారు. సమ్మయ్య యాదవ్, సాదం గట్టయ్య, లవన్ పాల్గొన్నారు.

కొడకండ్ల: పాలకుర్తి నియోజకవర్గంలో బుధవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి నిర్వహించే యాత్రను విజయవంతం చేయాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్ కోరారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్‌నాయక్, సోమనర్సయ్య, యాకయ్య ఉన్నారు.

ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వం

జనగామ: బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నియంతలా పాలిస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంతరెడ్డి ఆరోపించారు. పట్టణంలోని 9వ వార్డులో శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి నియోజకర్గంలో సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. జిల్లా ఇన్‌చార్జ్ పాపారావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాడిపెల్లి ప్రేమలతరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్‌రెడ్డి, పట్టణ జనరల్ సెక్రెటరీ సంపత్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు బింగి రమేష్, సంతోష్ పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి

జనగామ రూరల్: కేంద్రం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం చేసింది ఏమీ లేదని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గాడిపల్లి ప్రేమలతా రెడ్డి అన్నారు. మండలంలోని చీటకోడూర్‌లో కార్నర్ మీటింగ్‌ను మండల అధ్యక్షుడు బి.తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించగా ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ బొట్ల శ్రీనువాస్, కొంతం శ్రీనువాస్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల భరతం పట్టాలి

స్టేషన్‌ఘన్‌పూర్: దళితబంధు పేరిట వసూళ్లలో రాష్ట్రంలో ఘన్‌పూర్ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య నంబర్–1గా నిలిచారని, అవినీతిలో కూరుకుపోతున్న బీఆర్‌ఎస్ నాయకుల భరతం పట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ మంత్రి డాక్టర్ గుండె విజయ రామారావు అన్నారు. ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా డివిజన్ కేంద్రంలోని బీరప్పగుడి సమీప కాలనీలో మంగళవారం శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. బీజేపీ ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు గట్టు కృష్ణ, రాష్ట్ర నాయకులు రడపాక పవన్, తాళ్ళపెల్లి శ్రీనివాస్, గొనెల శ్రీనివాస్, ఆరోగ్యం, కొలనుపాక శరత్‌కుమార్, పరమేష్, సునీల్, శివకృష్ణ, రాజు, అంజి, సూర్యతేజ, రాజ్‌కుమార్, చందు, రేవంత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



జనగామ: మాట్లాడుతున్న దశమంతరెడ్డి

'కేంద్ర' పథకాలతో పబ్బం గడుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం

దేవరుప్పుల: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి పలు పథకాలు ప్రవేశపెడితే రాష్ట్ర ప్రభుత్వం తమవీగా ప్రజల్ని తప్పుదారిపట్టిస్తు పబ్బం గడుపుకుంటుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు లేగ రాంమోహన్‌రెడ్డి విమర్శించారు. మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో ప్రజాగోస–బీజేపీ భరోసా కార్యక్రమంలో భాగంగా కోల్కొండలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌కి శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ సామల సదానందం అధ్యక్షత వహించగా ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజల్లోకి తీసుకెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వ మోసపూరిత వాగ్దానాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్, దుబ్బా రాజశేఖర్ గౌడ్, మండల అధ్యక్షుడు భాగాల నవీన్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రామారావు, బూత్ అధ్యక్షుడు రాజుతోపాటు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి తక్కువ.. అవినీతి ఎక్కువ

చిల్పూరు: నియోజకవర్గంలో ఎమ్మెల్యే రాజయ్య చేస్తున్న అభివృద్ధి తక్కువగా ఉండగా ఏ గ్రామానికి వెళ్లినా అవినీతి ఎక్కువగా కనిపిస్తుందని ఇదేనా బంగారు తెలంగాణ అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉడుగుల రమేష్ అన్నారు. కొండాపూర్‌లో శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ గాలి రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. నాయకులు దిలీప్, అంజిరెడ్డి, రమేష్, వెంకన్న పాల్గొన్నారు.

కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపాలి

తరిగొప్పుల: రాష్ట్రంలో అవినీతి పాలన నడుస్తున్నదని, దానిని తరిమి కొట్టడానికి వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను గద్దె దింపాలని బీజేపీ జనగామ నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ బళ్ల శ్రీనివాస్ అన్నారు. మండలంలోని అంకుషాపూర్, జల్బాయి తండా, అక్కరాజుపల్లి, గ్రామాల్లో మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు.ఈ సమావేశంలో రాజుయాదవ్, కిష్టయ్య, రాజు, ప్రసాద్, లక్ష్మణ్‌నాయక్, నర్సింహారెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి పాలన సాగిస్తున్న కేసీఆర్

జఫర్‌గఢ్: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అవినీతి పాలన సాగిస్తున్నారని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన జఫర్‌గఢ్ శివారు వడ్డెగూడెంలో శక్తి కేంద్ర కార్నర్ సమావేశాన్ని నిర్వహించారు. కాగా, కేంద్ర మాజీ మంత్రి సుష్మాస్వరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఎండి వలిపాష, బుర్ర తిరుపతి, మధన్‌మోహన్, గడ్డం లింగస్వామి పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

డబుల్ బెడ్రూం లబ్ధిదారులకు సీపీఎం ఆధ్వర్యంలో లక్కీ డ్రా



జనగామ రూరల్: జిల్లా కేంద్రంలోని భానాపురంలో 3వ విడత లబ్దిదారులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని గత మూడు రోజులుగా సీపీఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్నారు. కాగా, అధికారులు పట్టించుకోక పోవడంతో మంగళవారం రాత్రి సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆధ్వర్యంలో లక్కీ డ్రా పద్ధతిన ఇళ్ల కేటాయింపు చేపట్టారు.

సిద్దేశ్వరాలయం వరకు బస్సులు నడపాలి

బచ్చన్నపేట: మండలంలోని కొడవటూర్‌లోని స్వయంభూ శ్రీ సిద్దేశ్వరాలయం వరకు ఆర్టీసీ బస్సులను నడపాలని సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గంగం సతీష్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ఆర్టీసీ డిప్యూటీ రీజనల్ మేనేజర్ శంకర్‌రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు.

కాంగ్రెస్ నుంచి సర్పంచ్ సస్పెన్షన్

జఫర్‌గఢ్: ప్రజాధనాన్ని స్వాహా చేసిన జఫర్‌గఢ్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ బల్లెపు నర్సింగరావును కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఆ పార్టీ సీనియర్ నాయకుడు అన్నెబోయిన భిక్షపతి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ జెడ్పీటీసీ పి.సదయ్యగౌడ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో రామాలయం వద్ద కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల ఐలయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో వారు వివరాలు వెల్లడించారు. నాయకులు సిహెచ్ కృష్ణమూర్తి, యూత్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు రాజేందర్, ఉప సర్పంచ్ లత యాదగిరి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి సహకరించాలి

దేవరుప్పుల : ప్రభుత్వ నిధులతోపాటు మౌలిక వసతుల కల్పన అభివృద్ధికి అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని సర్పంచ్ ఈదునూరి రమాదేవి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లక్ష్మీ ట్రాక్టర్ షోరూమ్ యజమానులు జక్కుల కుమార్, మహేష్ సహకారంతో మధ్యాహ్నభోజనం కోసం ప్లేట్లను పంపిణీ చేశారు. ఎంపీటీసీ రేణుకకిష్టయ్య, రైతుబంధు మండల కన్వీనర్ నర్సింహ్మారెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్, గ్రామ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, హెచ్‌ఎం అంజయ్య పాల్గొన్నారు.

నియామకం

స్టేషన్‌ఘన్‌పూర్: కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ జిల్లా జాయింట్ కోఆర్డినేటర్‌గా మండలంలోని శివునిపల్లికి చెందిన కోల శ్రీనివాస్‌గౌడ్‌ను నియమించినట్లు ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ లొక్కుంట్ల ప్రవీణ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కడియంను కలిసిన తండా వాసులు

జఫర్‌గఢ్: మండలంలోని దుర్గ్యానాయక్‌తండా వాసులు సర్పంచ్ బాదావత్ దేవి రవినాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని హనుమకొండలోని తన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తండాకు నూతన గ్రామపంచాయతీ భవనాన్ని మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

బియ్యం అందజేత

జఫర్‌గఢ్: కూనూర్ గ్రామానికి చెందిన యాటల ఎల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా నాయకుడు రడపాక పవన్‌కుమార్ బాధిత కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని మంగళవారం అందజేశారు.